నేటి దినపత్రిక
సూర్య
తూర్పు గోదావరి
మంగళవారం | ఆగస్టు 6, 2019 పేజీలు 8

## సుబ్బారావుకు జెఎన్టీయుకె పిహెచ్‌డి



మేజర్‌న్యూస్, కాకినాడ : గుంటూరులోని విజ్ఞాన్ ఫౌండేషన్ ఫర్ సైన్స్, టెక్నాలజీ & రీసెర్చ్ కళాశాల ఈఈఈ విభాగం నందు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఎం.సుబ్బారావు జెఎన్టీయుకె పిహెచ్‌డి అందుకున్నారు. పరిశీలకుల బృందం సిఫార్సు మేరకు ఆయన సిద్ధాంత వ్యాసం "ఇంప్లిమెంటేషన్ అండ్ పెర్ఫార్మెన్స్ ఎవాల్యుయేషన్ ఆఫ్ డిఎస్‌పి బేస్డ్ సింగిల్ స్టేజ్ ఏసి/డిసి కన్వెర్టర్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో లభించినది. ఎం.సుబ్బారావు తన సిద్ధాంత వ్యాసాన్ని విశాఖపట్నంలోని రఘు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డా.ఎస్.సత్యనారాయణ మరియు కాకినాడ జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఈఈఈ విభాగం ప్రొఫెసర్ డా.సిహెచ్.సాయిబాబు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## కల్పనకు జెఎన్టీయుకె పిహెచ్‌డి



మేజర్‌న్యూస్, కాకినాడ : తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా హన్మకొండలోని సెయింట్ పీటర్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఫార్మశీ విభాగం నందు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఎం.కల్పన జెఎన్టీయుకె ద్వారా డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు అందుకున్నారు. పరిశీలకుల బృందం సిఫార్సు మేరకు ఎం.కల్పన సిద్ధాంత వ్యాసం "ఫార్ములేషన్ అండ్ ఎవాల్యుయేషన్ ఆఫ్ ట్రాన్స్‌డెర్మల్ డ్రగ్ డెలివరీ సిస్టమ్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఫార్మశీ విభాగంలో లభించినది. శ్రీమతి ఎం.కల్పన తన సిద్ధాంత వ్యాసాన్ని తెలంగాణ రాష్ట్రం మెదక్‌లోని ఏఈటి ల్యాబ్స్ ఫార్ములేషన్ డెవలప్‌మెంట్ సీనియర్ మేనేజర్ డా.కె.వి.ఎస్. నాయుడు మరియు తెలంగాణ రాష్ట్రం కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డా.కె.శ్రీశైలం ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.